సంపుటము–XIV
సమావేశము–VIII
నంబరు. 3

వెల : 6-00
10 సెప్టెంబరు, 2016
శనివారము
(శక సంవత్సరము, 1938
భాద్ర– 9)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

### విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయం | | పేజీ నం. |
|---|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ. గం. 9.00లకు) | ..... | 01-01 |
| 2. | సభా కార్యక్రమం, వాగ్రూప ప్రశ్నలు మరియు సమాధానాలు | ..... | 01-25 |
| 3. | సభ ముందు ఉంచిన పత్రములు | ..... | 26-27 |
| 4. | గౌ. సభాపతిచే ప్రకటన | ..... | 27-27 |
| 5. | సభా కార్యక్రమం | ..... | 28-34 |
| 6. | శాసన వ్యవహారాల మంత్రిచే ప్రివిలేజెస్ కమిటీకి తీర్మానం ప్రవేశపెట్టుట మరియు ఆమోదం | ..... | 35-35 |
| 7. | సభా కార్యక్రమం | ..... | 36-39 |
| 8. | సభ నిరవధిక వాయిదా (ఉ. గం. 10.48 ని.లకు) | ..... | 39-39 |


J.No 40/16

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె.రాజకుమార్ |
| | | శ్రీమతి ఆర్.వనితారాణి |
| | | శ్రీ పి.నరసింహ |
| | | శ్రీ బి.కమలాకర్ |
| | | శ్రీమతి డా.వై.కామేశ్వరి |
| | | శ్రీ ఇ. సంజీవరావు |
| | | శ్రీ కె.వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి.జగన్మోహన్‌రావు |
| | | శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## 14వ శాసనసభ, 8వ సమావేశం

## శనివారం, 10వ తేది సెప్టెంబరు, 2016

(సభ ఉదయం గం.09.00లకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

(సభ ప్రారంభం కాగానే పోడియం చుట్టూ మార్షల్స్ రక్షణ కవచంలాగా నిలబడ్డారు)

(ప్రతిపక్షసభ్యులు నల్లదుస్తులు ధరించి సభకు హాజరు అయ్యారు)

("ప్రత్యేక విమానాల్లో తిరిగే బాబూ – నీకు ప్రత్యేక హోదా వద్దా", "మీకు ప్యాకేజీలు కావాలి, ప్రజలకు మాత్రం ప్రత్యేక హోదా వద్దా", "ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా వస్తే ప్రతీ జిల్లా హైదరాబాదే", "ప్రత్యేక హోదా భిక్ష కాదు– 5 కోట్ల ఆంధ్రుల హక్కు", "ప్రత్యేక హోదా ఆంధ్రులకు సంజీవినే", "నాడు రాష్ట్రాన్ని చీల్చావు, నేడు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తాకట్టు పెట్టావు", "అన్ని పక్షాలు ప్రత్యేక హోదా వైపు, తెలుగుదేశం ఎటువైపు?", "విమానాల్లో తిరిగే బాబు.. నీకు ప్రత్యేకహోదా వద్దా?", "మీకు సీఎం పదవి వచ్చింది, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఏదీ?" అని రాసి ఉన్న ప్లకార్డులను సభకు ప్రదర్శిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టారు)

(పోడియం వద్దకు వచ్చిన ప్రతిపక్షసభ్యులు 'మా స్థానాలలో మార్షల్స్‌ను కూర్చోమనండి సార్..., మేము పోడియం వద్ద నిలబడతాం' అని గౌరవసభాపతితో అన్నారు)

**MR. SPEAKER:** Now, let us take up the Question Hour.

(ప్రత్యేక హోదాపై చర్చ సార్.... అని ప్రతిపక్షసభ్యులు అరవసాగారు)

**Question No.2701, Minister for Panchayat Raj.**

(స్పీకర్ సార్, సార్ అంటూ కొందరు ప్రతిపక్షసభ్యులు బిగ్గరగా గౌరవ సభాపతిని పిలువసాగారు)

ప్రశ్న నెం.2701(21) శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) ధర్మవరం నియోజకవర్గంలో తీవ్రమైన నీటి కొరత ఉన్నట్టి ఆయా గ్రామాలకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా త్రాగునీటిని సమకూర్చడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా;

బి) అయితే, ఆ వివరాలేమిటి?

<u>పంచాయితీ రాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖామంత్రి(సి.హెచ్.అయ్యన్నపాత్రుడు)</u>

ఎ) అవునండీ

బి) 'ఎఐఐబి' సహాయంతో, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా ధర్మవరం నియోజకవర్గానికి త్రాగునీటి సరఫరాను సమకూర్చడానికి రూ.470 కోట్ల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది.

(ప్రశ్నను చదువుతున్నసేపు పోడియంను చుట్టిముట్టిన ప్రతిపక్షసభ్యులు మార్షల్స్‌తో సభ నడిపిస్తున్నారు సార్, ఇంతకన్నా దౌర్భాగ్యం ఏమి ఉంటుంది సార్ అని అన్నారు)

**మిస్టర్ స్పీకర్ :** అలాంటి పరిస్థితులు మీరు సృష్టించారు. ప్లీజ్ మీరు మీ స్థానాల్లో కూర్చొని business నడవనీయండి. ఎవ్వరికీ ఇబ్బంది ఉండదు.

(ప్రతిపక్షసభ్యులచే నినాదాలు కొనసాగింపు)

ప్లీజ్. అదికాదండీ. మీరు బయటకి వెళ్తే నియోజకవర్గాల్లో ఎక్కడ ఏ అవసరమొచ్చినా అసెంబ్లీలో మాట్లాడతామంటారు. అసెంబ్లీని నడవనీయరు. ఎట్లాగండీ.

('ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడీల రాజ్యం' అని ప్రతిపక్షసభ్యులు పోడియం చుట్టూ నిలబడి నినాదాలు చేయసాగారు)

నిన్న చూశారు, మొన్న చూశారు. మూడు రోజులు కాదు, పది రోజులు కావాలన్నారు. ఎన్ని రోజులున్నా ఇంతేకదండీ చేస్తోంది. మూడు రోజుల్లో మీరు చెప్పిన అంశాలు మొత్తం డిస్కస్ చేయొచ్చు, నిర్ణయాలు తీసుకోవచ్చు.

( 'ఇదేమి సభ, ఇదేమి సభ – మార్షల్స్ సభ, పోలీసుల సభ' అంటూ పోడియం వద్ద నిలబడివున్న ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

ప్రభుత్వం చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్తోంది. సభను జరగనీయకపోతే ఎట్లాండీ.

(నినాదాల కొనసాగింపు)

ప్లీజ్. ఏమి కావాలో చెప్పండి. What do you want?

(మార్షల్స్‌ను ఎందుకు పిలిపించారు సార్ అని ప్రతిపక్షసభ్యులు అనసాగారు)

మార్షల్స్ మీకోసం కాదు. అధ్యక్ష స్థానాన్ని కాపాడుకోవడం కోసం వారు తెచ్చారు.

(మార్షల్స్‌ని పెట్టి సభ నడుపుతారా సార్ అని ప్రతిపక్షసభ్యులు పదే పదే అనసాగారు)

అలాంటి పరిస్థితికి మీరు తీసుకువచ్చారు.

(సభలో మార్షల్స్ ఎందుకు సార్ అని ప్రతిపక్షసభ్యులు అనసాగారు)

ఈ రకమైన దాడి, దౌర్జన్యం మీకు మంచిది కాదండీ.

(ఏమీ మాట్లాడడానికి రాకుండానే మార్షల్స్ ఎందుకు సార్ అని ప్రతిపక్షసభ్యులు అనసాగారు)

మిమ్మల్ని మార్షల్స్ ఏంచేశారు ? ఏం చేయలేదు కదా, మార్షల్సే దెబ్బలు తిన్నారు.

(మార్షల్స్‌ను ఎందుకు పిలిపించారు సార్, ఇంతకన్నా దౌర్భాగ్యం ఇంకొకటి ఉండదు సార్ అని ప్రతిపక్షసభ్యులు అనసాగారు)

మీ చేత దెబ్బలు తిన్నారు గానీ, వాళ్ళేమీ మాట్లాడలేదు. వాళ్ళేమీ చేయలేదు.

మీ దోపిడీ...,

(మార్షల్స్‌కు అసలు సంబంధం లేదు సార్ అని ప్రతిపక్షసభ్యులు అనసాగారు)

(ఆ సమయంలో కార్మిక మరియు ఉపాధి కల్పనా శాఖామాత్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

ఎస్... అచ్చెన్నాయుడు గారూ...

(ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం కొనసాగింపు)

(చీఫ మార్షల్, పోడియం వద్దనున్న కొంతమంది మార్షల్స్‌ని వెనక్కి పంపించారు)

(ప్రతిపక్షసభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

ప్లీజ్ వినండి....

**శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు :** అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో ఏదైనా సరే విషయం చర్చించే ముందు, నిన్న శాసనసభలో జరిగిన పరిణామాలు, రాష్ట్ర మొత్తం మీద ప్రజానీకం అంతా కూడా ఇటువంటి శాసనసభ్యులు సభలో ఉన్నారని అసహ్యించుకుంటున్నారు.

(ప్రతిపక్ష సభ్యులచే ప్రత్యేక హోదా కావాలి... అంటూ నినాదాలు కొనసాగింపు)

అధ్యక్షా, ముందు మన శాసనసభ గౌరవం కాపాడబడాలంటే నిన్న జరిగిన పరిణామాలన్నీ మీరూ చూశారు అధ్యక్షా...., ఎంత దారుణంగా అంటే ఇంతకంటే తీవ్రమైన పరిణామాలు రాష్ట్రంలో సంభవించినప్పుడు కూడా జరగనటువంటి పరిణామాలు నిన్న... చాలా బాధ అనిపించాయి అధ్యక్షా. ఎంత దారుణమంటే స్పీకరు గారి మైకు విరగ్గొట్టడం ఒకటి, మార్షల్స్‌ను కొట్టడం.... అధ్యక్షా, నిన్న అసెంబ్లీ సెక్రటరీ గారిని ఆ మైకు వైరుతో ఉరితీశారు

అధ్యక్షా. ఇంత దారుణమైన సంఘటనలు జరిగిన తరువాత మళ్ళీ మనం వీళ్ళని క్షమించకూడదు. మీరు మొత్తం వాస్తవాలన్నింటినీ కూడా తెప్పించి, మీరు వెంటనే ఎవరైతే నిన్న అటువంటి పరిణామాలకు పాల్పడ్డారో, ఎవరైతే నిన్న సెక్రటరీ పీకకి వైరు చుట్టారో, మైకు విరగ్గొట్టారో, బెంచీలు ఎక్కారో, మార్షల్స్‌ను కొట్టారో... వీళ్ళ వివరాలన్నీ కూడా మీరు తీసుకొని వారి మీద యాక్షన్ తీసుకోకపోతే, ఈ శాసనసభ మీద పడిన మచ్చ తొలగిపోదు.

(వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

నేను చూశాను, ఎన్నో సందర్భాల్లో, ఎప్పుడైనా సరే ఇంతకంటే పెద్ద విషయాలు వచ్చినా... ఆంధ్రప్రదేశ్ విడగొట్టబడినప్పుడు కూడా.... ఎప్పుడూ కూడా స్పీకర్ స్థానం మీద దాడి అనేదే లేదు. మార్షల్స్‌ను కూడా ఎప్పుడూ కొట్టలేదు. కానీ, నిన్న కావాలని చెప్పి, ఒక ఉన్మాదంతో కార్యక్రమాలు చేసి, శాసనసభ గౌరవాన్ని పూర్తిగా మంటగలిపారు.

(సి.ఎం.డౌన్ డౌన్ అని పదే పదే నినాదాలు చేయసాగారు)

మీరు నిన్న జరిగిన పరిణామాలన్నీ కూడా తెప్పించుకొని, ఎవరైతే నిన్న అటువంటి సంఘటనలకు పాల్పడ్డారో, వారి మీద ఇమ్మీడియట్‌గా చర్యలు తీసుకోకపోతే, శాసనసభ గౌరవం పోతుంది. ఇమ్మీడియట్‌గా చర్యలు తీసుకోమని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

(సార్, సార్ ... అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద అరవసాగారు)

**మిస్టర్ స్పీకర్ :** జగన్మోహన్ రెడ్డిగారూ, మీ సభ్యుల్ని సీట్లో కూర్చోమని చెప్పండి.

(అంతరాయం కొనసాగింపు)

మీకు అట్లాగే సింపుల్‌గా ఉన్నట్లుంటుంది. మీ ప్రవర్తన ఒక్కసారి..... మీరు ఆలోచించుకోండి, మీరు ఏమి చేశారో...

(ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం కొనసాగింపు)

(ఈ సందర్భంలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి మైకు కనెక్ట్ చేయగా, పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలకు వెనుదిరిగారు)

జగన్మోహన్ రెడ్డి గారూ మీరు మాట్లాడడానికి ఏం లేదండీ, హౌస్ నడవనీయండి.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** ఎందుకు అధ్యక్షా, నాకు మైకు ఇచ్చింది.

(ఈ సందర్భంలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి ఇచ్చిన మైకు ఆపుచేయబడింది)

**మిస్టర్ స్పీకర్:** నేను మైకిస్తున్నాను..., మిమ్మల్ని మాట్లాడమని చెప్పలేదు. మీరు సభను సజావుగా నడవనీయండి, మీ క్రమశిక్షణా రాహిత్యాన్ని చెక్ చేసుకోండి.

(ప్రతిపక్ష నాయకునికి మైకు ఇవ్వండి సార్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్దకు వచ్చి అనసాగారు)

నో... సభ నడవనీయకుండా.....

(మీరు చేసున్నది కరెక్ట్‌గా ఉందా సార్, మా నాయకునికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వరు అని ప్రతిపక్షసభ్యులు అనసాగారు)

అంటే మీరు జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతుంటే కూర్చుంటారు. లేకపోతే కూర్చోరన్నమాట.

(సార్, సార్ మైకు ఇవ్వండి సార్... అంటూ బిగ్గరగా ప్రతిపక్షసభ్యులు అరవసాగారు)

నో... ఇది కరెక్టు కాదు.

(సార్, సార్ ... అంటూ బిగ్గరగా ప్రతిపక్షసభ్యులు అరవసాగారు)

ఇది కరెక్టు కాదు. ప్లీజ్..

( ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం)

ఎలా చేస్తున్నారన్నది, మీ ప్రవర్తన మీరు చెక్ చేసుకోండి.

(సార్... అంటూ బిగ్గరగా అరిచారు)

(ఆ సమయంలో ప్రభుత్వ ఛీఫ్ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు తమకు మైకివ్వవలసిందిగా గౌరవ సభాపతిని కోరారు)

శ్రీనివాసులు గారూ....

**శ్రీ కాలవ శ్రీనివాసులు :** సర్, మూడు రోజులుగా చూస్తున్నాం సర్, సభా కార్యకలాపాలను స్థంభింపచేయడమే కాకుండా, ఈ శాసనసభని పూర్తి అప్రజాస్వామికంగా, హింసాత్మకంగా మారుస్తున్నారు సార్. *** శాసనసభకు వస్తే, ఎలాంటి దుష్పరిణామాలు మనం చూడాల్సి వస్తుందో జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ఒక *** నాయకత్వంలో *** లకంటే హీనంగా వీళ్ళు చట్ట సభల్లో ప్రజాస్వామ్య విలువలను దిగజారుస్తున్న విధానం చాలా దుర్మార్గం సార్.

(మా నాయకునికి మైకు ఇవ్వండి, మైకు ఇవ్వకుండా మాట్లాడితే ఎట్లాండి అని ప్రతిపక్షసభ్యులు అనసాగారు)

**మిస్టర్ స్పీకర్:** మీరు కూర్చోండి...

**శ్రీ కాలువ శ్రీనివాసులు:** ఇది చాలా అప్రజాస్వామికం, మనకు మంచితనం ఉండొచ్చు గానీ, అసమర్థులను ఎవరూ కూడా క్షమించరు.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** మీ ప్రవర్తనను తెలుసుకొని దయచేసి కూర్చోండి.

**శ్రీ కాలువ శ్రీనివాసులు:** దయచేసి ప్రజాస్వామిక విలువలను, సభా గౌరవాన్ని, సభా సంప్రదాయాలను కాపాడండి.

(సి.ఎం. డౌన్ డౌన్ అని పదే పదే ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.

**శ్రీ కాలువ శ్రీనివాసులు:** సభలో వీళ్లు చేసే *** గానీ, వీళ్లు చేసే *** గానీ నిన్న చూశాం. ఏకంగా మీ స్థానం మీదనే దాడి చేశారు, ఫిజికల్‌గా దాడి చేశారు. వీళ్ల కండబలంతో పేట్రేగిపోయి ఈరోజు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న తీరు చాలా బాధాకరం. దయచేసి ఎంతో పవిత్రత ఉన్న ఈ శాసనసభ గౌరవాన్ని కాపాడుకోవడానికి ప్రతిపక్ష సభ్యుల మీద తీవ్రమైన చర్యలు తీసుకుంటే తప్ప ప్రజాస్వామికవాదులు సంతోషపడరు. అట్లాగే ప్రజాస్వామికవాదులు సంతృప్తిపడరు. దయచేసి ప్రజాస్వామిక విలువలను కాపాడటానికి మీరు తక్షణ చర్యలు తీసుకోవల్సిన అవసరముంది. దయచేసి ఈ సభ సంప్రదాయాలను, విలువలను కాపాడటానికి మీరు తక్షణమే స్పందించాలని మనవి చేస్తున్నాను.

***Expunged as ordered by the Chair

(అధికారపక్ష సభ్యులచే హర్షాతిరేకలు వ్యక్తం చేయబడ్డాయి)

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలతో సభకు అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్ః** దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో శ్రీ విష్ణుకుమార్‌రాజుగారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

విష్ణుకుమార్ రాజుగారూ మాట్లాడండి.

**శ్రీ పి. విష్ణు కుమార్ రాజుః** అధ్యక్షా, తమరికి మొన్ననే నేను విన్నవించుకున్నాను. ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయాలని తమరిని మొన్ననే కోరటం జరిగింది. మొన్న అయితే కోపం, నిన్న అయితే బాధ వచ్చింది.

(ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు,భయమెందుకు,భయమెందుకు చంద్రబాబుకు ప్రత్యేక హోదాపై చర్చ అంటే అంటూ పోడియం వద్దనున్న ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

ప్రతిపక్షం వాళ్లు బిఎసి మీటింగ్‌లో 15 రోజులు సమయం కావాలని అడగటం జరిగింది. కానీ మూడు రోజులలో రెండు రోజులు కూడా సభ సాగకుండా ఈ విధమైన ప్రవర్తన చాలా దారుణం. నిన్న అయితే మరీ దారుణం. మీ దగ్గర, మీ దగ్గరున్న అధికారుల టేబుల్స్ ఎక్కి మరీ గొడవ చేసి, తమరి దగ్గరున్న మైకును కూడా లాక్కుని, పోడియం దగ్గరున్న రెయిలింగ్‌ని విరగ్గొట్టి కింద పడేశారు.

(సి.ఎం. డౌన్ డౌన్ అంటూ ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

వారిని కూడా మీరిలా క్షమించేస్తుంటే, సభ్య సమాజం ఎవరూ కూడా హర్షించరు. మీరు తప్పనిసరిగా ఇవాళైనా ప్రతిపక్షసభ్యులైన నలుగురైదుగురు మీద మీరు చర్య తీసుకోకపోతే ఇంతకంటే దారుణముండదు. మనల్ని మనం కించపరుచుకున్నట్లు అవుతుంది. ఏదైనా సహనానికి కూడా కొంత వరకు మనం వెయిట్ చేయవచ్చు, ప్రతిపక్షం వాళ్లు చాలా దారుణంగా ప్రవర్తిసున్నారు.

**9.10AM**

మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ వీళ్లను (ప్రతిపక్షపార్టీ సభ్యులనుద్దేశించి) శిక్షించకపోతే, వారిని సస్పెండ్ చేయకపోతే మనం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కూడా ఇబ్బంది పడే రీతిలో వారు ఆలోచిస్తారు.

('అధ్యక్షా, మా నాయకుడికి మైక్ ఇవ్వండి' అని పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు )

Why should we accept this type of nonsense? I am really ashamed of being a Member of this Assembly by seeing this horrible Opposition Leader and Opposition Members.

(At that juncture, Members belonging to YSR Party who were standing at the Speaker's Podium started raising the slogans…. 'CM down down, down, CM down down')

They should have a minimum courtesy and should have respect to the Chair and they should obey and follow the Rules of the House.

("ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు", "ప్రత్యేక హోదాపై చర్చ జరగాలి" అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. కూర్చోండి.

**శ్రీ పి. విష్ణు కుమార్ రాజు:** అధ్యక్షా, ఈ విధమైన చర్యలు, ఇలా చేస్తుంటే మనం spectators గా చూస్తుంటే మాత్రం ఇది కరెక్ట్ కాదు.

(నినాదాలు కొనసాగింపు)

MR. SPEAKER: Please, follow some discipline, no, దయచేసి మీరు కూర్చోండి. అసెంబ్లీని, అసెంబ్లీ అజెండా నడవనీయండి.

('వుయ్ వాంట్ జస్టిస్' అని వెల్‌లో, పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు చప్పట్లు కొడుతూ నినాదాలు చేయసాగారు)

జగన్మోహన్‌రెడ్డిగారికి, మీ అందరికీ కూడా మాట్లాడేందుకు అవకాశం వస్తుంది. అసెంబ్లీని నడవనీయండి..

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నినాదాలతో సభ హోరెత్తిపోయింది)

దయచేసి కూర్చోండి. చాలా చాలా బాధపడాల్సినటువంటి ప్రవర్తన మీది (ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి).

**శ్రీ పి. విష్ణు కుమార్ రాజుః** అధ్యక్షా, we are sending a wrong signal to the future generation. ఇప్పుడు ఏవిధమైన పరిస్థితిని క్రియేట్ చేసుకొంటున్నారంటే, అపోజిషన్ పార్టీలో ఉన్న శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు కూడా ఒక్కసారి ఆలోచించవలసిన అవసరముంది.

("భయమెందుకు, భయమెందుకు చంద్రబాబుకు ప్రత్యేకహోదాపై చర్చంటే", "భయమెందుకు, భయమెందుకు చంద్రబాబుకు ప్రత్యేకహోదాపై చర్చంటే" అని వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేస్తూ సభను హోరెత్తించారు)

ఈవిధమైన ప్రవర్తనా నియమావళిని చూస్తే రేపు ప్రొద్దున్న వైఎస్సార్ సిపీ నుంచి గానీ, వాళ్ల పార్టీలో ఉండే మనుషులు కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. జగన్మోహన్‌రెడ్డిగారిని మళ్లీ మరొక్కసారి మిమ్మల్ని కోరుతున్నాము.

("ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు", "ప్రత్యేక హోదాపై చర్చ జరగాలి" అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

కనీసం మనకున్న మూడు రోజుల్లో ఈ ఒక్క రోజైనా సరే సభ సజావుగా సాగవలసిన అవసరముంది.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్ః** దయచేసి కూర్చోండి. కూర్చోండి.

**శ్రీ పి. విష్ణు కుమార్ రాజుః** ఇప్పటికే మీమీద డ్యామేజ్ అయింది. ఈ డ్యామేజ్‌ను మరింత ఎక్కువ చేసుకోవడం కూడా అంత మంచి పద్ధతి కాదు. దయచేసి జగన్మోహన్‌రెడ్డిగారూ, మీ సభ్యులను వాళ్ల సీట్లలో కూర్చోమని చెప్పమని మిమ్మల్ని మరొక్కసారి కోరుతున్నాను. అధ్యక్షా, ఏది ఏమైనప్పటికీ వాళ్ల మీద మాత్రం చర్య తీసుకోవాలి అధ్యక్షా.

(నినాదాలు కొనసాగింపు)

చర్య తీసుకోకపోతే ఇక రేపటి నుంచి ఇంకా మరిన్ని దురాఘతాలకు దిగటానికి అవకాశం ఉంది. ఏమవుతుందంటే, చట్ట సభల్లో, నిండు సభలో మేము (పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఏది చేసినా చెల్లుతుంది అని అనుకున్న వాళ్లకి రేపు ప్రొద్దున్న వాళ్ల నియోజకవర్గాల్లో కూడా ప్రజల్ని ఇబ్బంది పెట్టే పరిస్థితి మాత్రం ఏర్పడుతుంది.

('ఓటుకు నోటు' కి ఆంధ్ర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన సి.ఎం.డౌన్ డౌన్ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

ఇది మాత్రం మీరు దయచేసి గుర్తించుకోవలసిన అవసరముంది. నేను సభలో ఉన్న ప్రతీ ఒక్క సభ్యుడ్ని కోరుతున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

నేను ప్రపోజ్ చేస్తున్నాను. నిన్న పోడియం దగ్గరకు వచ్చి, టేబుల్స్ పైకి ఎక్కి, పోడియం వద్ద విచ్చలవిడిగా ప్రవర్తించిన వారిని, ఒక రౌడీ మూకలాగ ప్రవర్తించిన వారిని మీరు సస్పెండ్ చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** జగన్మోహన్‌రెడ్డి గారూ, మీ సభ్యుల ప్రవర్తన క్రమశిక్షణా రాహిత్యంగా ఉంది... దయచేసి మీ సభ్యులను వారి స్థానాల్లో కూర్చోమని చెప్పండి. అజెండా కొనసాగనివ్వండి, అందరికీ మాట్లాడే అవకాశం వస్తుంది.

(అంతరాయం)

Please go back to your seats. దయచేసి సహకరించండి. మీ స్థానాల్లో కూర్చోండి. సభ నడిచినప్పుడే ఎవరికైనా మాట్లాడేందుకు అవకాశం వస్తుంది.

(నినాదాలు కొనసాగింపు)

నో, సభను నడవనివ్వండి. ప్రజల సమస్యల కోసం, ప్రజల సమస్యల మీద మాట్లాడేందుకు వచ్చారు. ఇది పద్ధతి కాదు. రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. ఏ సమస్య వచ్చినా అసెంబ్లీలో మాట్లాడదామని వచ్చారు. అసెంబ్లీనే నడవనీయడం లేదు. చాలా దురదృష్టం, దయచేసి కూర్చోండి. బోండా ఉమా మహేశ్వరరావు గారూ మాట్లాడండి.

(YSRCP Members standing at the podium started raising Slogans ….'We want Justice', 'We want Justice')

**శ్రీ బోండా ఉమా మహేశ్వర రావుః** అధ్యక్షా, భారతదేశంలోనే ఏ శాసనసభలో కూడా ఇటువంటి ప్రతిపక్షం ఈ 70 సంవత్సరాల చరిత్రలో ఎప్పుడూ, ఎక్కడా చూడలేదని ప్రజలు, మేధావులు మాట్లాడుకొంటున్నారు.

(INTERRUPTIONS FROM YSRCP MEMBERS)

**MR. SPEAKER:** Please be seated. I am making an appeal… మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి కూర్చోండి.

(INTERRUPTIONS FROM YSRCP MEMBERS)

జగన్మోహన్‌రెడ్డిగారూ మీ సభ్యులను కూర్చోమనండి.

**శ్రీ బోండా ఉమా మహేశ్వర రావుః** ప్రత్యేక హోదాకు సంబంధించి ప్రతిపక్షం ఇచ్చిన వాయిదా తీర్మానం గురించి చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పినా కూడా, ప్రతిపక్షనాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అక్కడ కూర్చొని, వాళ్ల సభ్యులందర్నీ మీ మీదకు దౌర్జన్యానానికి పంపడం చాలా దురదృష్టకరం అధ్యక్షా.

(నినాదాలు కొనసాగింపు)

**MR SPEAKER:** Please, దయచేసి కూర్చోండి.

**శ్రీ బోండా ఉమా మహేశ్వర రావుః** అధ్యక్షా, ఇవాళ స్పీకర్‌గా మీకే రక్షణ లేకపోతే, ఇవాళ మార్షల్స్‌ను రక్షణగా పెట్టుకొంటే, బయటికెల్తే శాసనసభ్యుల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలని ఈ సభ ద్వారా కోరుతున్నాను. నిన్న మీ మీద ఇష్టారీతిన దౌర్జన్యం చేయబోయారు. సభలో ఉన్న బల్లలను విరిచేశారు.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్ః** దయచేసి కూర్చోండి.. వాళ్లు ఎవరు మాట్లాడినా… మీకు విజ్ఞప్తి చేస్తున్నారు, కూర్చోండి. దయచేసి కూర్చోండి.

**శ్రీ బోండా ఉమామహేశ్వర రావుః** సాక్షాత్తు శాసనసభ సచివాలయ కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ గారి మెడకు వైరును చుట్టి, ఆయన్ని చంపటానికి కూడా ప్రయత్నించారంటే ఎంత దారుణంగా వైఎస్సార్ సీపీ పార్టీ శాసనసభ్యులు ప్రవర్తిస్తున్నారో మీరు చూస్తున్నారు.

(అంతరాయం కొనసాగింపు)

కొంతమంది ప్రతిపక్ష సభ్యులు సభ్యతా సంస్కారాలతో ప్రవర్తిస్తుంటే వాళ్లను జగన్‌మోహన్ రెడ్డి గారు తిడుతున్నారు. మీరు వెళ్లి వాళ్లను కొట్టండి, మీరు వెళ్లి స్పీకర్ గారిని తిట్టండి, లేదంటే దౌర్జన్యం చేయండి. నిన్న మీ దగ్గర బల్లలు (రెయిలింగ్) ఊడదీస్తే ఆ బల్లల కర్రముక్కలు మా మీద వేశారు. సభలో కూడా హెల్మెట్లు పెట్టుకొని కూర్చొనే పరిస్థితి ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి గారి వల్ల, ప్రతిపక్ష పార్టీ వల్ల వస్తుంది.

**మిస్టర్ స్పీకర్ :** మీ (పోడియంలోనున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి) స్థానాల్లో కూర్చోండి.

**శ్రీ బొండా ఉమామహేశ్వర రావు :** అసలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఈ రాష్ట్ర సమస్యలపై ఏమి చిత్తశుద్ధి ఉంది?

(YSR Party Members standing at the podium raised slogans ….”We want Special Status”)

ఈ రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ కావాలా, లేదంటే స్పెషల్ స్టేటస్‌తో ఉండే ప్రతి అంశాన్ని నెరవేరుస్తూ ఇవాళ స్పెషల్ ప్యాకేజీ మీద చర్చకు సిద్ధమని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రకటించారు, ప్రభుత్వం ప్రకటించింది. అయినా సరే ఇవాళ చిత్తశుద్ధి లేని, ప్రత్యేకహోదా మీద అవగాహన లేనటువంటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఏ సమస్యపై కూడా అవగాహన లేని జగన్‌మోహన్ రెడ్డి గారు ఇవాళ తోకముడిచి పారిపోతూ, వారి సభ్యులందరినీ మీ మీద ఉసిగొల్పడం జరుగుతోంది అధ్యక్షా.

(“We want Special Status” అని వైకాపా సభ్యుల నినాదాల కొనసాగింపు)

ఇది మంచి పద్ధతి కాదు అధ్యక్షా. ఈసభలో కూర్చున్న జగన్‌మోహన్ రెడ్డి గారు చూస్తున్నారు.. వారిని రిక్వెస్ట్ చేస్తున్నాం. మీ (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) మూర్ఖత్వం వల్ల, మొండివైఖరి వల్ల, మూడు రోజుల శాసనసభ సమావేశాలు పోయాయి. ఇప్పటికైనా సహకరించండి. అసలు మీకు ఏమి కావాలి. ఈవాళ స్పెషల్ స్టేటస్‌పై చర్చ కావాలా, లేదంటే రాయలసీమ కరవుపై చర్చ కావాలా, లేదంటే ఆంధ్రప్రదేశ్ సమస్యలపై, ఏ సమస్యలపైనైనా చర్చించడానికి ఈ ప్రభుత్వం ప్రతి నిమిషం కూడా సిద్ధంగా ఉంది. అవసరమైతే evening Session పెట్టుకుందాం. ఇంకో పది రోజులు ఈ శాసనసభ సమావేశాలను పొడిగించుకుందాం.

(“ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీల రాజ్యం”, “ఇదేమి సభ ఇదేమి సభ పోలీసుల సభ, మార్షల్స్ సభ” అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

గతంలో మీరు (ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి) ఏవిధంగా బిహేవ్ చేశారు, గత శాసనసభా సమావేశాలలో ఏవిధంగా ప్రవర్తించారు, మరలా ఈ మూడు రోజుల సమావేశాలలో కూడా ఇలా ప్రవర్తించడం ప్రజలు గమనిస్తున్నారు.

(నినాదాలు కొనసాగింపు)

ఇవాళ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ సమస్యనైనా సరే శాసనసభ ముందు తీసుకొస్తే ఆ సమస్యలు పరిష్కారమవుతాయో లేదో ఐదు కోట్లమంది ప్రజలు ఆలోచిస్తారు. ఆయన (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) పుట్టిన రాయలసీమలో మొన్న కరవు వస్తే గౌరవ ముఖ్యమంత్రి గారు అనంతపురం జిల్లాకు వెళ్లి, రైతుల సమస్యలను తెలుసుకొని, పొలాలకు నీరిచ్చి, ఆ పంటలను కాపాడి నాలుగు రోజులపాటు పొలాల మధ్య పడుకున్నారు.

(YSR Congress Party Members continued to interrupt the Proceedings)

రాయలసీమకు చెందిన ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి మాత్రం పులివెందులకు నీరొద్దు, మాకు సమస్యలు అవసరం లేదు, మాకు నిత్యం రాజకీయం కావాలి, నిత్యం గొడవలు కావాలి అంటారు.

(అంతరాయం కొనసాగింపు)

ఈరోజు బంద్‌కు పిలుపిచ్చి అక్కడ బస్సులను పగలగొట్టమన్నారు, రైళ్లు తగలబెట్టమన్నారు, అలాగే విధ్వంసం సృష్టించమన్నారు. ప్రతిపక్షనాయకుడిగా, ఆంధ్రప్రదేశ్ ప్రజలపై వారికి ఉన్నటువంటి చిత్తశుద్ధి అని అడుగుతున్నాను అధ్యక్షా.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

ఇవాళ ప్రజలందరూ కూడా ఛీకొడుతున్నారు అధ్యక్షా, ఇవాళ శాసనసభ సమావేశాల్లో ఈవిధంగా దౌర్జన్యంతో తన మాట నెగ్గించుకోవాలని, ఏకైక లక్ష్యంతో ఒక మొండితనంతో, ఒక మూర్ఖత్వంతో ఈరోజు జగన్‌మోహన్ రెడ్డి గారు చేస్తున్న ప్రతి అంశాన్ని కూడా ప్రజలు చూస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు అధ్యక్షా.

(అంతరాయం కొనసాగింపు)

ఎంతో ఓపికతో, ఎంతో సహనంతో మీరు వ్యవహరిస్తున్నారు అధ్యక్షా. ప్రజలందరూ మాట్లాడుకుంటున్నారు అధ్యక్షా, స్పీకర్ గారిపై దాడికి వెళ్లి, స్పీకర్ గారు ఈవిధంగా రక్షణ పెట్టుకోవడం అన్నది ఏ శాసనసభలో చూడలేదు అధ్యక్షా. ఇంతకన్నా ఎక్కువ ఉద్యమాలు జరిగాయి.

(సభలోకి మహిళా మార్షల్స్ ప్రవేశించారు)

ఆరోజు సమైక్యాంధ్ర కోసం ఉద్యమం జరిగింది అధ్యక్షా, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమం జరిగింది అధ్యక్షా. అంత దారుణమైన పరిస్థితులలో కూడా ఇటువంటి విపరీతమైన నాయకులు ఎప్పుడూ లేరు అధ్యక్షా. ఒక *** చేయాలనే మెంటాలిటీతో ఉన్నటువంటి ప్రతిపక్ష నాయకుడి వల్ల ఇవాళ ఈ దౌర్జన్యాలన్నీ జరుగుతున్నాయి.

(వైఎస్సార్‌సీపీ మహిళా శాసనసభ్యులు మరియు మహిళా మార్షల్స్ మధ్య తోపులాట జరిగసాగింది)

**మిస్టర్ స్పీకర్ :** మహిళా శాసనసభ్యులు దయచేసి మార్షల్‌పై దాడి చేయొద్దండి, దయచేసి కూర్చోండి. మీ గౌరవాన్ని కాపాడుకోండి. మార్షల్స్‌పై దౌర్జన్యానికి రావద్దు ప్లీజ్. లేడి మార్షల్స్‌పై దౌర్జన్యం చేయొద్దు ప్లీజ్. దయచేసి కూర్చోండి.

**శ్రీ బొండా ఉమామహేశ్వర రావు :** మీరు గమనించండి అధ్యక్షా, శాసనసభ్యులకు రక్షణ కల్పించండి. శాసనసభ విలువలను కాపాడండి. శాసనసభ గౌరవం పెంపొందేవిధంగా నిర్ణయం తీసుకోవాలి ఈ సందర్భంగా కోరుకుంటూ. . .

(వైఎస్సార్‌సీపీ మహిళా శాసనసభ్యులు మరియు మహిళా మార్షల్స్ మధ్య తోపులాట జరిగింది)

**మిస్టర్ స్పీకర్ :** మహిళా శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను, మీరు మార్షల్స్‌పై దౌర్జన్యానికి రావద్దమ్మా.

**శ్రీ బొండా ఉమామహేశ్వర రావు :** మీమీద దౌర్జన్యం చేయడానికి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులపై కఠినమైన చర్యలు తీసుకోమని ఈ శాసనసభలో సభ్యుడిగా మిమ్మల్ని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

**MR. SPEAKER:** Don't raid on Marshals. దయచేసి కూర్చోండి ప్లీజ్. నేను విజ్ఞప్తి చేస్తున్నాను మీకు, ఆ పని చేయవద్దు. మీరు ఏంపని చేస్తున్నారండీ, మహిళా శాసనసభ్యుల గౌరవాన్ని దిగజారుస్తున్నారు. మహిళా శాసనసభ్యులకు, I respect them. వారి గౌరవాన్ని కూడా దిగజారుస్తున్నారు మీరు. జగన్‌మోహన్ రెడ్డి గారు మీకిది పద్ధతి కాదు, ఒక ప్రతిపక్ష నాయకుడిగా సభను నడపండి, సహకరించండి. రాష్ట్రంలో ఏ సమస్య వచ్చిన కూడా అసెంబ్లీలో మాట్లాడుతామంటారు, అసెంబ్లీని నడవనియ్యరు, ఎక్కడి పద్ధతండీ ఇది. మీ మహిళా శాసనసభ్యుల చేత మహిళా మార్షల్స్‌పై దాడి చేయిస్తున్నారు.

***Expunged as ordered by the Chair

**9.20AM**

(అప్పటికే వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు నినాదాలను కొనసాగిస్తుండగా, శ్రీమతి విశ్వాసరాయి కళావతి, శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి, శ్రీమతి వంతల రాజేశ్వరి, శ్రీమతి గిడ్డి ఈశ్వరి మరికొందరు వైకాపా మహిళా సభ్యులు గౌరవ సభాపతి స్థానం వద్దకు వెళ్లడానికి ప్రయత్నించగా అక్కడ ఉన్న మహిళా మార్షల్స్‌కు మరియు సభ్యులకు మధ్య తోపులాట జరుగసాగింది)

ఈశ్వరి గారూ, మీ శాసనసభ్యులంతా కూడా ఈ పనిచేయడం కరెక్ట్ కాదండి. కళావతి గారూ, మీరు మా మహిళా మార్షల్స్‌పై దాడి చేయొద్దు, ప్లీజ్..., ఇది చాలా చెడ్డ పని. మీరు ఈ రకంగా మహిళా మార్షల్స్‌పై దౌర్జన్యం చేయడం కరెక్ట్ కాదండి. ప్లీజ్, ఏం పద్ధతులండీ ఇవి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

**MR.SPEAKER:** Now, the House stands adjourned for ten minutes.

**(The House then adjourned at 9.20 AM)**

ఉ.10.20

(విరామానంతరం సభ మరలా 10.29ని.లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

(సభ ప్రారంభం కాగానే మార్షల్స్ స్పీకర్ పోడియం వద్ద రక్షణ కవచంలా నిలబడ్డారు)

(మార్షల్స్‌తో హౌస్ నడిపిస్తే ఎట్లా సార్ అని సభ్యులు శ్రీ శ్రీకాంత్ రెడ్డి అన్నారు)

**MR.SPEAKER: The remaining questions are deemed to have been answered.**

**Starred Question No.2568(22)**

Sri Gandikota Srikanth Reddy,
Smt. Uppuleti Kalpana,
SriBuggannaRajendranadhReddy,

WILL THE CHIEF MINISTER BE PLEASED TO STATE:

**Question:**

a. The initiatives taken by the Government of Andhra Pradesh for establishing a separate High Court for the State; and

b. If so, the details thereof?

**(on behalf of the Chief Minister) Minister for Finance & Legislative Affairs (Sri Yanamala Ramakrishnudu):**

**Answer:**

a. Yes Sir, the State Assembly passed a resolution on 4th September, 2014 to locate the new capital at the central place around Vijayawada. Subsequently, the State Administration completed the stupendous task of land pooling admeasuring 32,000 acres for this purpose.

b. i. The Government of Andhra Pradesh have expressed willingness to the Chief Justice of Hon'ble High Court that they have no objection for Constitution of a separate High Court as per Sub – Section (2) of Section 31 and Sub Section (3) of Section 94 of A.P. Re-organisation Act, 2014 read with Article 214 of the Constitution of India.

ii. As per the provisions of Section 94 (3) of AP Reorganisation Act, 2014, the Central Government have to provide funds for construction of High Court.

**LAQ. No.2659 (Starred) (23)**

Sri Modugula Venugopala Reddy, MLA
Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, MLA
Sri Vasupalli Ganesh Kumar. MLA

WILL THE CHIEF MINISTER BE PLEASED TO STATE:

**QUESTION**

a. Whether the Government has made any assessment for development and growth of the capital Goods, auto and electrical equipment sectors in the State during the last three years and if so, the details thereof;

b. Whether the Government has formulated any policy to encourage development and growth of the said sectors in the State; and

c. If so, the details thereof?

**(On behalf of the Chief Minister) Minister for Finance & Legislative Affairs (Sri Yanamala Ramakrishnudu):**

**Answer:**

a. Yes Sir,

b. Yes Sir,

c. Government have issued the policy for development of Auto sector namely Automobile and Auto Components Policy 2015-20.

**LAQ. No.2592 (Starred) (24)**

Sri Kona Raghupathi,
Sri Amzath Basha Shaik Bepari
Sri Uppuleti Kalpana, MLAs.

WILL THE CHIEF MINISTER BE PLEASED TO STATE:

**QUESTION**

a. The number of Temples/Prayer Houses/Masjids removed in various cities towns in the State;

b. If so, the reasons therefore;

c. Whether concerned religious leaders have been informed before removing the religious statues; and

d. If not, the reasons thereof?

**Minister for Municipal Administration & Urban Development (Sri P. Narayana):**

**ANSWER**

a) 29 Sir.

Hindu Structures :: 19

Muslim Structures :: 5

Christian Structures :: 5

b) With due respect to all the religions, the religious structures have been removed in the process of relocating them in order to facilitate development of Roads, junctions, pathways etc.

The objective is to provide sufficient space for the movement of people and vehicles without causing any inconvenience to anyone.

The whole exercise is done only in the interest of the public in general and pilgrims and worshippers in particular.

c) Yes Sir.

d) Does not arise.

**LAQ No. 2656 (Starred) (25)**

Sri Arimelli Radha Krishna, M.L.A,
Smt. Tangirala Sowmya, M.L.A,
Sri Vasupalli Ganesh Kumar, M.L.A.

WILL THE CHIEF MINISTER BE PLEASED TO STATE:

**QUESTION**

a. The details of progress of Fiber to Home in the State;

b. Whether it is a fact that Government is going to provide Triple play System to every house in the State: and

c. The steps to be taken by the Government to provide digital literacy to the citizen in the State?

**(On behalf of the Chief Minister) Minister for Labour &Employment (Sri K. Atchannaidu):**

**ANSWER**

a. Sir, as part of AP Fiber Grid project phase-1, 22,954 kms of aerial optical fiber cable has been laid.

b. Yes Sir.

c. Government proposes to form a content corporation to provide digital literacy.

**LAQ No.2559 (Starred)(26)** Smt. Gowru Charitha Reddy, M.L.A

WILL THE MINISTER FOR WATER RESOURCES MANAGEMENT BE PLEASED TO STATE:

**QUESTION**

a. Whether it is a fact that a committee of engineering experts appointed by the Government for the construction of the Siddheswaram Project has submitted its report;

b. If so, the details thereof;

c. the estimated cost of the Siddheswaram Project together with the capacity thereof and the time frame for its early completion; and

d. The measures being taken by the Government to provide uninterrupted water flow to the canals and drinking water systems in famine fit Rayalseema region through the said project?

**Minister for Water Resources (Sri Devineni Uma Maheswara Rao):**

**ANSWER**

a. No sir.

b. Does not arise.

c. Does not arise.

d. Government is taking all the steps for providing water for irrigation and drinking needs of Rayalaseema Region.

**LAQ No. 2660 (27)**

Sri Polamreddy Sreenivasulu Reddy
Sri Modugula Venu Gopala Reddy
Sri Vanamadi Venkateswara Rao
Sri Bandaru Madhava Naidu
Sri Vasupalli Ganesh Kumar
Sri P.V.G.R Naidu
Sri Ashok Bendalam
Sri Amanchi Krishna Mohan
Sri Anagani Satya Prasad

WILL THE CHIEF MINISTER BE PLEASED TO STATE:

**QUESTION**

a. Whether the Government proposes to expand develop the infrastructure in shipping sector in Andhra Pradesh;

b. If so, the details and the present status thereof along with the details of schemes proposed under implementation;

c. The locations identifies proposed to be developed under the said schemes along with the financial implications involved therein;

d. The extent to which employment opportunities are likely to be generated as a result thereof; and

e. Whether some foreign countries are also extending their support for the purpose and if so, the details thereof?

**(On behalf of the Chief Minister) Minister for Labour & Employment (Sri K. Atchannaidu):**

**ANSWER:**

a. Yes Sir,

b. & c. The Government proposes to develop new ports in Andhra Pradesh as a part of the development of infrastructure in shipping sector. The details are as follows.

i. Machilipatnam port in Krishna District: - Already awarded. The estimated project cost is Rs. 6778.00 crores.

ii. Bhavanapudu Port inSrikakulam District: -Tendering is under process. The estimated Project cost is Rs.2363.00 crores.

The investment for the above projects is proposed to be borne by the developer.

d The expected employment opportunities likely tobe generated for Machilipatanam ports is 4500 No’s and for Bhavanapadu Port is 3000 No’s.

e. There is no such proposal at present.

**LAQ. No. 2595 (Starred**) (28) Sri Anil Kumar Poluboina M.L.A.

WILL THE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT BE PLEASED TO STATE:

**QUESTION**

a. Whether it has been brought to the notice to the Government that corruption and irregularities are taking place in Nellore Municipal Corporations:

b. Whether it is a fact that ACB raids have been conducted recently in Nellore Municipal Corporation: if so, the details thereof.

c. Whether it is a fact the HUDCO has sanctioned loan to Nellore Municipal Corporation; if so, the agency identified for repayment of loan; and

d. The steps being taken by the State Government to overhaul Nellore Municipal Corporation?

**Minister for Municipal Administration & Urban Development (Sri P. Narayana):**

**ANSWER:**

a. The Government has been informed about the recent action taken by the ACB against one Assistant City Planner and Work Inspector.

b. On 19-6-2016, the Assistant City Planner, Office of the Municipal Corporation, Nellore was trapped when he demanded and accepted bribe of Rs. 50,000/- from the complainant for showing official favour. Further, an amount of Rs. 5,32,600/- was seized from the house of one work Inspector, O/o Municipal Corporation, Nellore, which was drawn in the names of outsourcing employees and collected from them and kept in the house of the work Inspector as per the instructions of the Commissioner & Manager. The case is under investigation.

c. Yes Sir, Comprehensive Underground Drainage Scheme and Comprehensive Water Supply improvement Scheme have been sanctioned for Rs. 580.85 crores vide G.O.Rt.No. 819 MA&UD (Budget) Department dated: 28.12.2015 and for Rs. 529.24 crores vide G.O.Ms.No.272 MA&UD (Budget) Department dated: 18.12.2015 respectively with HUDCO loan. The re-payment will be done by the Municipal Corporation, Nellore.

d. To eradicate the evil of corruption among public servants, the Anti-Corruptions Bureau has been laying traps, registering cases for being in possession of assets disproportionate to the known sources of income and also registering other cases for misconduct and misappropriation of Government funds as and when information is received.

**LAQ No. 2587 (Starred) (29)** Sri P.G.V.R. Naidu, M.L.A.

Will the Minister for Forests, Environment, Science and Technology be pleased to state:

a. Whether it is a fact that development is being retarded in Andhra Pradesh, which has a long Coastal Area due to CRZ regulations; and

b. Whether there is any proposal to relax CRZ regulations?

Minister for Environment, Forests, Science & Technology. (Sri B. Gopala Krishna Reddy):

**ANSWER**

a. No Sir.

b. No Sir.

ప్రశ్న నెం.2576 (30) శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (ఆంతరంగిక వ్యవహారాలు) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) వాహనాలపై ఎయుపు మరియు నీలం రంగు బల్బులతో రాష్ట్రంలో ఎస్కార్ట్, పైలట్ వాహనాలను సమకూరుస్తున్నట్టి అధికారులు, అధికారేతరుల కోసం అనుసరించిన ప్రమాణాలేమిటి;

బి) అట్టి వాహనాలను అనర్హులైన వ్యక్తులు వినియోగిస్తున్న విషయాన్ని గమనించడమయిందా ;

సి) అయితే, ఆ వివరాలేమిటి ?

<u>ఉప-ముఖ్యమంత్రి (ఆంతరంగిక వ్యవహారాలు) శ్రీ నిమ్మకాయల చినరాజప్ప గారి సమాధానం</u>

ఎ) శ్రేణీకరించిన మరియు ఇతర వ్యక్తులకు భద్రతను సమకూర్చడం కోసం అనుసరించిన ప్రమాణాలు 13-03-1997 తేదీగల జి.ఓ.ఆర్‌టి.నెం.655 పై ఆధారపడి ఉన్నాయి. ఈ జి.ఓ. భద్రతకు సంబంధించి సవివరమైన మార్గదర్శకాలను నిర్దేశిస్తున్నది. వీటిని సమర్థ అధికారులు అనుసరిస్తున్నారు. వాహనాలపై ఎరుపు, నీలం రంగు లైట్ల వినియోగం గురించిన మార్గదర్శకాలను సమకూర్చే 1989, కేంద్ర మోటారు వాహనాల నియమావళిలోని 108వ నియమానికి సంబంధించిన నిబంధనలోని ఖండం (iii ) మరియు 1989, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల నియమావళిలోని 314 నియమం ప్రకారం గల అధికారాలను అనుసరించి కేంద్రప్రభుత్వం 11-01-2002 తేదీగల ఎస్ఓ నెం.52 (ఇ) ప్రకటనను జారీ చేసింది.

బి) అనర్హులైన వ్యక్తులు పైలట్, ఎస్కార్ట్ వాహనాలను వినియోగించే విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదు.

సి) ఈ ప్రశ్న వర్తించదు.

**MR.SPEKER:** All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

1. "A copy of the 40th Annual Report of the Andhra Pradesh State Film, Television and Theatre Development Corporation Limited for the Year 2014-15, as required under Section 619-A (3) of the Companies Act, 1956."

2. "A copy of the 43rd Annual Report of the Andhra Pradesh State Police Housing Corporation Limited for the Year 2013-2014, as required under Section 619-A (3) of the Companies Act, 1956."

3. "A copy in each of the Annual Reports of the Andhra Pradesh Sheep & Goat Development Cooperative Federation Limited for the years 2013-14 and 2014-15 (from 01.04.2014 to 01.06.2014) respectively, as required under bye-law No.15(L) of Andhra Pradesh Sheep & Goat Development Cooperative Federation Limited."

4. "A copy of the 38th Annual Reports of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the year 2012-2013, as required under Section 619 of the Companies Act, 1956."

ఉ.10.30

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

**MR.SPEAKER:** The Minister for Finance to lay the Statement on the First Quarter Review.

(వైఎస్సార్ సీపీ సభ్యులు "ప్రజలకు సంబంధించిన ఇష్యూ సార్", "చర్చ జరగాలి" అంటూ బిగ్గరగా అరవసాగారు)

**SRI YANAMALA RAMAKRISHNUDU:** Sir, I propose to lay on the Table of the House the Statement on first Quarter review of the trends in Receipts and Expenditure for the Financial Year 2016-17 as required under Section 11(1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Amendment Act 2005 during the Current Session of the Legislative Assembly.

(వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి "ప్రజలకు సంబంధించిన ఇష్యూ సార్".. అని బిగ్గరగా అనడం వినిపించింది)

MR.SPEAKER: I would like to make an Announcement.

**ANNOUNCEMENT**

**The House is aware of the Suspension of Smt. R.K.Roja, M.L.A. from the service of the House, for a period of one year, for the incident occurred on the Floor of the House on 18th December, 2015.**

**The Member met me with a letter by indicating her willingness to tender an unconditional apology on the issues that have taken place in the House on 18th December, 2015, including her comments on Smt.V.Anita, M.L.A.**

**Now, the letter of Smt. R.K. Roja, M.L.A. is placed before the House.**

(గౌరవ సభాపతి ప్రకటన ఇస్తున్నంతసేపూ "ప్రజలకు సంబంధించిన అంశం సార్, చర్చను జరపండీ సార్......." అంటూ ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డితోపాటు మరి కొంతమంది ప్రతిపక్ష సభ్యులు బిగ్గరగా అరవసాగారు)

దయచేసి మీరు కూర్చోండి. ఇప్పుడు మీరు ప్రస్తావించినటువంటి స్పెషల్ స్టేటస్ పైన, డ్రౌట్ పైన మిగతా అంశాలపైన డిస్కస్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారపక్షం చెబుతోంది.

**శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి :**( మైకు లేకుండా పోడియం వద్ద నిలబడి) సార్, ఇది ప్రజలకు సంబంధించిన అంశం సార్, చర్చను జరపండీ సార్.

**మిస్టర్ స్పీకర్ :** అన్నీ ప్రజలకు సంబంధించిన సమస్యలే కదా! అన్ని ప్రజలకు సంబంధించిన సమస్యలపైనే, చర్చ నిమిత్తమే మీరు ఇచ్చారు. మీరు వేరే సమస్యలపైన ఇవ్వలేదు కదా! అన్ని ప్రజలకు సంబంధించినవే మీరు ఇచ్చారు. The Government is also ready to discuss. దయచేసి మీరు కూర్చోండి. నేను మాట్లాడమన్నప్పుడు మీరు మాట్లాడండి. Please, అజెండా ఫాలో కండి. పద్ధతి ఫాలో కండి. You will get your opportunity. Please, దయచేసి కూర్చోండి.

(ఆ సందర్భంలో సూర్యారావుగారు తనకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

**శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు):** అధ్యక్షా..........

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "ప్రత్యేక హోదా, ఆంధ్రుల హక్కు" అని నినాదాలు చేయసాగారు)

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి, శ్రీ కొక్కిలిగడ్డ రక్షణ నిధి, శ్రీ కిలివేటి సంజీవయ్య, శ్రీ ఐజయ్య ఎక్కలదేవి, డా. ఎం.సునీల్ కుమార్, శ్రీ కంబాల జోగులు, శ్రీ చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డి మరియు శ్రీ చిర్ల జగ్గిరెడ్డి శాసనసభ సచివాలయ కార్యదర్శి మరియు ఉపకార్యదర్శి, సిబ్బంది, రిపోర్టర్ల టేబుల్స్‌పైకి పాదరక్షలతో ఎక్కి, మిగతా ప్రతిపక్షసభ్యులు ప్లకార్డులు చేతబూని పోడియం వద్ద ఉన్న పేపర్స్‌ను, పుస్తకాలను చింపి గౌరవ సభాపతిపై విసురుతూ "ప్రత్యేక హోదా, ఆంధ్రుల హక్కు" అంటూ నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్:** సూర్యారావు గారు మీరు మాట్లాడండి..........

**శ్రీ గొల్లపల్లి సూర్యారావు:** ధన్యవాదాలు స్పీకర్ సార్. గత మూడు రోజుల నుంచి ఈ శాసనసభ సమావేశాల్లో ఏ రకమైనటువంటి పాత్రను వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఒక అప్రజాస్వామికంగా ఈ హౌస్‌ను స్టాల్ చేస్తూ, స్పీకర్ గారి నోటి వెంటే "ఏమిటండి, మార్షల్స్ ఏమిటి" అని సభ్యులు ప్రశ్నిస్తుంటే, నా సభ్యుల ప్రాణాలను కాపాడటం కోసం ఈ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులు చేస్తున్న దురాగతాల్ని, ఈ దౌర్జన్యాన్ని ప్రజలు ఈ రాష్ట్ర శాసనసభ ద్వారా చూస్తున్నటువంటి నేపథ్యంలో ఈ సభను ఈ విధంగా జరిపించుకోవల్సినటువంటి ఆవశ్యకత ఏర్పడిందని ఒక పరిపూర్ణమైనటువంటి ప్రజాస్వామిక వేదిక మీద కూర్చొని మీ నోటి నుంచి వచ్చిన మాటలు ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ విన్నారు. ఇదొక దుర్మార్గమైనటువంటి చర్యగా పరిగణించాల్సి ఉంది.

(వైఎస్సార్ సీపీ ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం.. అంటూ నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, ప్రతిపక్షనాయకుడి యొక్క హావభావాలు గానీ, తన యొక్క ప్రవర్తన గానీ, తను వారి సభ్యులకు ఇస్తున్నటువంటి డైరెక్షన్స్ గానీ, ఈ గౌరవ ప్రతిపక్షసభ్యులకు వారిస్తున్నటువంటి డైరెక్షన్స్ తీరు ఏ మాత్రం కూడా సమంజసంగా లేదు.

(ఈ సందర్భంలో నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు కొందరు రిపోర్టర్ల బల్లలపైకి ఎక్కేందుకు ప్రయత్నించడాన్ని గమనించిన సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు రిపోర్టర్ల టేబుల్‌వద్దకు వచ్చి రిపోర్టర్లను తమ స్థానాల నుండి ప్రక్కకు రావలసిందిగా కోరారు.)

ఇది చాలా దుర్మార్గమైనటువంటి చర్య. అప్రజాస్వామికమైనటువంటి చర్య. ప్రతిపక్షపార్టీ సభ్యుల తీరుకు బాధపడుతూ, చాలా మంది సభ్యులు ముఖ్యంగా హౌస్‌లో ఉన్న, మిత్రపక్షమైన బి.జె.పి. సభ్యులు కూడా సదరు సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేయవల్సిందిగా మిమ్మల్ని కోరడం జరిగింది. కానీ, మీరు పెద్ద మనసుతో.......

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ కొందరు సభ్యులు శాసనసభ సచివాలయ కార్యదర్శి, ఉపకార్యదర్శి, సిబ్బంది మరియు రిపోర్టర్ల టేబుల్ పైకి ఎక్కి నినాదాలు చేస్తూ, పుస్తకాలను, పేపర్లను చింపి గౌరవ సభాపతిపైకి ఎగురవేయసాగారు)

**మిస్టర్ స్పీకర్:** (ప్రతిపక్షపార్టీ సభ్యులనుద్దేశించి) మీరు మీ యొక్క ప్రవర్తన ద్వారా సభ మర్యాదలను కించపరుస్తున్నారు. మీ గౌరవాన్ని తగ్గించుకుంటున్నారు. ఆ విషయాన్ని గుర్తుంచుకోండి. మీరు ప్రవర్తించాల్సిన తీరు ఇది కాదు. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి.

**శ్రీ గొల్లపల్లి సూర్యారావు:** కానీ, మీరు పెద్ద మనసుతో ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే ఒకే ఒక లక్ష్యంతో ప్రతిపక్షపార్టీ సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేయడమనేది పెద్ద సమస్య కాదు కానీ, ఒక గంట కాకపోతే, మరో గంటకైనా ప్రతిపక్షపార్టీ సభ్యులు వారి మనసులను మార్చుకుని సభ సజావుగా నడవడానికి సహకరిస్తారనేటటువంటి ఉద్దేశంతో మీరు గత మూడు రోజులుగా ఓపిక పడుతున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు "సిఎం డౌన్ డౌన్" అని బిగ్గరగా గౌరవ సభాపతిపై పేపర్లు విసురుతూ నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, గతంలో, ఇవాళ ఈ ప్రతిపక్షపార్టీ సభ్యుల్లోని ఇరవై మంది సభ్యులు బయటకు వచ్చి ఎవరైతే ప్రతిపక్షపార్టీ నాయకుడైన వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి నియంతృత్వాన్ని, వారి యొక్క రాజకీయ పోకడలను గమనించినటువంటి వాళ్లు ఈ రాష్ట్రానికి భవిష్యత్తు కావాలి, ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి, ఆ విధంగా కాపాడాలంటే, ఒక తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వమే కావాలని ఇరవై మంది ప్రతిపక్షపార్టీకి చెందిన శాసనసభ్యులు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నుంచి మా యొక్క తెలుగుదేశం పార్టీ గూటికి వచ్చినటువంటి తరుణంలో కూడా గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకుడికి గానీ, వారి పార్టీ నాయకుల్లో గానీ ఎటువంటి మార్పు రాలేదు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** (ప్రతిపక్షపార్టీ సభ్యులనుద్దేశించి) మీ ప్రవర్తన సరిగా లేదు. దయచేసి కూర్చోండి. మీ పద్ధతి బాగోలేదు.

**శ్రీ గొల్లపల్లి సూర్యారావు:** అధ్యక్షా, కనీసం వారి ఆలోచనలో కూడా మార్పు రాలేదు.

**మిస్టర్ స్పీకర్:** జగన్మోహన్ రెడ్డి గారు, దయచేసి మీ సభ్యులను వెనక్కు తీసుకోండి. Leader of the Opposition, call back your Members ask them to be seated.

**శ్రీ గొల్లపల్లి సూర్యారావు:** అధ్యక్షా, ఎందుకు ఈ విధంగా పార్టీకి చెందిన ఇరవై మంది శాసనసభ్యులు పార్టీ నుంచి అధికార పక్షం వైపుకు వెళ్లిపోయారనేటటువంటి కనీస అవగాహన గానీ, ఆలోచన గానీ రాకుండ ఉండటమే గాకుండా ఇంకా ఈ రకమైనటువంటి నియంతృత్వ ధోరణితో ఈ సభను సజావుగా నడవనీయకుండా చేస్తున్నారు.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారికి ఒకటే కోరిక. ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలి. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగకూడదు. ఈ రాష్ట్రంలో ఏ పేదవాడికి సంక్షేమ ఫలాలను అందించకూడదు. ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేయాలనేటటువంటి ఒకే ఒక ఉద్దేశంతో ఈనాడు ఈ సభకు ఇన్ని రకాలైనటువంటి అడ్డంకులు కల్గిస్తున్నారు.

("తెలుగు జాతిని తాకట్టు పెట్టిన సిఎం డౌన్ డౌన్" అని పోడియం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతిపై పేపర్లు విసురుతూ నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, ఏ సభ్యుడికైనా ఒక గంటో, ఒక పూటో లేకపోతే ఒక రోజో నిరసన తెలియజేసుకునే హక్కు ఉంది. కానీ, ప్రతి రోజు ఈ విధంగా కార్యక్రమాలను చేయడం మంచిది కాదు. ఇది ఎంత అప్రజాస్వామికం? అసలు వీళ్లల్లో మానవ

విలువలున్నాయా? మానవత్వమనేది ఉందా? ప్రజాస్వామ్యంలో అత్యధిక ఓట్లు వేసి, గెలిపించినటువంటి ప్రజలకు వీళ్లేమి సమాధానం చెబుతారు? అత్యధిక ఓట్లతో గెలిచిన తరువాత శాసనసభలో ప్రవర్తించాల్సిన తీరు ఇదేనా? శాసనసభ్యులు ప్రవర్తించే తీరు ఇదేనా? ఈ సభ్యుల ప్రవర్తన తీరు, కనీస మానవ మర్యాదలకు గానీ, సంఘంలో గౌరవంగా జీవించాలనే జీవితానికి గానీ ఏ మాత్రం కూడా భావ్యం చేయనటువంటి ప్రవర్తన వారిది.

**MR SPEAKER:** Now, Minister for Legislative Affairs, Yanamala Ramakrishnudu garu..........

("ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు" అంటూ పోడియం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులు సభకు తీవ్ర అంతరాయాన్ని కలిగించారు)

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా, చాలా దురదృష్టకరమైనటువంటి సంఘటన. బహుశా దాదాపు 34 సంవత్సరాల నుంచి ఈ శాసనసభలో సభ్యుడిగా ఉంటున్నాను.

("సిఎం డౌన్ డౌన్" అని పోడియం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతిపై పేపర్స్ విసురుతూ నినాదాలు చేయసాగారు)

34 years లో గానీ, అంతకుముందు గానీ, చరిత్రను గానీ, మన డాక్యుమెంట్స్‌ను చూసినట్లైతే, ఎప్పుడు కూడా, ఏ సందర్భంలో కూడా మార్షల్స్‌ను పెట్టి సభ నడుపుకునేటటువంటి పరిస్థితికి రాలేదు. స్పీకర్‌ను attack చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విధంగా almost attack చేయడం కూడా జరిగింది. ఆ విధంగా మార్షల్స్‌ను పెట్టుకునేటటువంటి పరిస్థితికి ఈ ప్రతిపక్షపార్టీ నాయకుడు, ఈ ప్రతిపక్షపార్టీ తీసుకువచ్చిందంటే భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చరిత్రలో మొట్టమొదట జరిగిన సంఘటనగా భావించాల్సి ఉంది. ఈ సంఘటనకు ప్రతిపక్షం బాధ్యత వహించాల్సిన అవసరముంది. అదేవిధంగా, మీడియా దగ్గరకు వెళ్తే మీడియా వాళ్ల పైన దౌర్జన్యం జరుగుతోంది. అదేవిధంగా సభలో ఉన్న టి.వి.లను పగులగొట్టే పరిస్థితి దాపురించింది. ఇక్కడ మనం కళ్లారా చూస్తున్నాం.

(ఆ సందర్భంలో కొంతమంది ప్రతిపక్షసభ్యులు శాసనసభ ఉపకార్యదర్శి టేబుల్‌ను పక్కకు జరిపి శాసనసభ సచివాలయ కార్యదర్శి, ఉపకార్యదర్శి, సిబ్బంది మరియు రిపోర్టర్ల టేబుల్‌పైకి పాదరక్షలతో ఎక్కి మరికొంతమంది

పోడియం చుట్టుముట్టి "వుయ్ వాంట్ జస్టిస్" అంటూ గౌరవ సభాపతిపై పేపర్లు విసురుతూ నినాదాలు కొనసాగించారు)

(గౌరవ సభాపతి వద్దకు వెళ్లడానికి వైఎస్సార్ సీపీ మహిళా సభ్యులు ప్రయత్నించగా మహిళా మార్షల్స్‌కు మరియు మహిళా శాసనసభ్యులకు మధ్య తోపులాట జరుగసాగింది)

బెంచ్‌ల మీదకు ఎక్కి ప్రతిపక్షపార్టీ సభ్యులు ప్రదర్శనలు చేయడం, స్పీకర్ గారి మీద కాగితాలు చింపి గాలిలోకి ఎగిరేయడం, స్పీకర్ గారిని పేపర్ బాల్స్‌తో కొట్టే ప్రయత్నం చేయడం, అదేవిధంగా శాసనసభ సచివాలయ సిబ్బంది (స్టాఫ్) కూర్చున్న బల్లలను విరిచేసేటటువంటి ప్రయత్నాలు చేయడం, స్టాఫ్ కూర్చున్న బల్లలను కూడా విరిచేసి బయటకు తీసుకురావడం, స్టాఫ్ మీద కూడా దౌర్జన్యం చేసే పరిస్థితి కల్పించడం, ఆ రకంగా ప్రయత్నించడం వంటి అంశాలను చూస్తే, ప్రతిపక్షపార్టీ సభ్యులు ఒక పథకం ప్రకారంగా, అదేవిధంగా ప్రతిపక్షనాయకుల యొక్క ప్రోద్బలంతో జరుగుతున్న సందర్భంగానే భావించాల్సి ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను మీకు మనవి చేస్తున్నాను. ఇటువంటి సంఘటనలను మనం ఎక్కడ కూడా చూడలేదు. బయట ప్రెస్ ద్వారా ప్రజలకు చెప్పకుందామంటే అధికార పార్టీ సభ్యులకు అవకాశం కల్పించకుండా, వాళ్లను కూడా కొట్టే ప్రయత్నం చేయడం జరుగుతోంది. అదే విధంగా మీడియాకు కూడా అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారు. ఇదెక్కడా లేదు.

(GGGఅంటూ వైఎస్సార్ సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

స్పీకర్ గారిని attack చేయడం, మీడియాను attack చేయడం, కెమెరాలను పగులగొట్టే ప్రయత్నం చేయడం, అదేవిధంగా అసెంబ్లీ స్టాఫ్ మీద దౌర్జన్యం చేయడం....

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు" అంటూ గౌరవసభాపతిపై పేపర్లు విసురుతూ నినాదాలు చేయసాగారు)

అదేవిధంగా అసెంబ్లీకి సంబంధించిన మైక్‌ను విరగొట్టడం, అదేవిధంగా హౌస్‌లో ఉన్న బల్లలను విరగొట్టడం వంటి ఈ రకమైన కార్యక్రమాల్ని, దౌర్జన్యకరమైన కార్యక్రమాలను ప్రతిపక్షపార్టీ సభ్యులు చేస్తున్నారు. కానీ ఆ రకమైన కార్యక్రమాలు చట్ట వ్యతిరేకం. మనం రూల్స్‌కు వ్యతిరేకం. రాజ్యాంగ వ్యతిరేకం. "ఏది ఏమైనప్పటికీ కూడా నేను అనుకున్నదే సాధించాలి" అనుకునేటటువంటి దౌర్భాగ్యపు పరిస్థితి. ఆ విధమైన మైండ్‌సెట్ ప్రతిపక్షనాయకుడికి మారడం లేదంటే ఇది చాలా దురదృష్టకరం. ఇటువంటి సంఘటన, ఇటువంటి ప్రవర్తన దాదాపు ఈ శాసనసభ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు కూడా ఎవరూ చూడలేదు. దీనికి ప్రతిపక్షమే బాధ్యత వహించాలి. అందుకే నేను మొదటి నుంచి మనవి చేస్తున్నాను. బి.ఎ.సి.లోనే వీళ్లు పదహేను రోజుల పాటు సభ జరగాలని అన్నారు. పదహేను రోజులు సభ

***Expunged as ordered by the Chair

జరగడం దేనికి? పదహేను రోజులు శాసనసభ జరగాలని కోరారు తప్ప కనీసం మూడు రోజుల్లో మూడు నిమిషాల పాటు కూడా సభ సవ్యంగా నడిచే అవకాశాన్ని ప్రతిపక్షం ఇవ్వలేదు. ఒక పబ్లిక్ ఇష్యూ మీద కూడా మాట్లాడే ప్రయత్నాన్ని వీళ్లు చేయలేదు. వీళ్లకు కావల్సింది ఈ శాసనసభ సజావుగా నడవకూడదు.

(అంతరాయం కొనసాగింపు)

ఈ శాసనసభలో ఏ కార్యక్రమం జరగకూడదు. మేమనుకున్నదే జరగాలి, అదేవిధంగా మేమేదైతే ఇంటి దగ్గర అనుకుంటామో, అదేవిధంగా మేం లోటస్‌పాండ్ దగ్గర మాట్లాడుకుంటామో, ఆ రూల్స్ ప్రకారంగానే, ఆ దౌర్జన్యం ప్రకారమే సభను నడిపించుకోవాలనుకుంటున్నారు. ఇటువంటి ప్రతిపక్షం ఈ ఆంధ్రప్రదేశ్‌లో, ఈ శాసనసభలో ఉండటం చాలా దురదృష్టకరమైన పరిస్థితి అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రజలు గమనిస్తున్నారు. మీరు ఏమి చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు.

(*** అంటూ వైఎస్సార్ సీపీ సభ్యులు బల్లలపై పాదరక్షలతో నిలబడి గౌరవసభాపతిపై పేపర్లు విసురుతూ నినాదాలు చేయసాగారు)

ఏనాడైనా శాసనసభలో ఏ సభ్యుడైనా బెంచ్‌ల పైకి ఎక్కి నిలబడ్డారా? స్పీకర్ పోడియం దగ్గర నిల్చొని, పేపర్స్ బాల్స్‌తో స్పీకర్‌ను attack చేసే ప్రయత్నం గతంలో ఎప్పుడైనా జరిగిందా? అదే విధంగా స్పీకర్ గారి మైక్ తీసివేయడం, స్పీకర్ గారి మీద attack చేసే పరిస్థితి వస్తే మార్షల్స్‌ను పెట్టుకుని ఈ కాస్త అయినా సభను నడిపించుకునేటటువంటి పరిస్థితి దాపురించిందంటే, దీనికి ప్రధానంగా జగన్మోహన్ రెడ్డి గారు బాధ్యత వహించాలి. ప్రజలు కూడా చూస్తున్నారు. మీరు చేసే ఈ రకమైన దౌర్జన్యం అంతా కూడా ప్రజలు గమనిస్తున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

("తెలుగుజాతిని తాకట్టు పెట్టిన సిఎం డౌన్ డౌన్" అని బల్లలపై పాదరక్షలతో నిలబడి ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగించసాగారు)

అధ్యక్షా, నిన్న సభలో మీరు కండోలెన్స్ మోషన్ మూవ్ చేశారు. ఎవరైతే మాజీ సభ్యులు మరణించారో వారి గురించి మీరు కండోలెన్స్ మోషన్ మూవ్ చేస్తే అప్పుడు కూడా అడ్డుకునే ప్రయత్నాన్ని ప్రతిపక్షపార్టీ సభ్యులు చేశారు. సాధారణంగా ఎప్పుడైనా కండోలెన్స్ మోషన్ మూవ్ చేసినప్పుడు సభలో ప్రతి ఒక్కరూ నిశ్శబ్దం పాటించాలి. కానీ, కండోలెన్స్ మోషన్ మూవ్ చేసినప్పుడు కూడా నిశ్శబ్దం పాటించకుండా బల్లల మీద నిలబడేటటువంటి సంస్కృతి ఈ ప్రతిపక్షానికే తప్ప మరే పక్షాలకు ఉండదు. అటువంటి సంస్కృతి కల్గినటువంటిదే ఈ ప్రతిపక్షపార్టీ ఆలోచనగా భావించాలి. అందుచేత, నేను మూవ్ చేస్తున్నాను. ఈ రకమైనటువంటి ఇన్సిడెంట్స్ జరిగాయి. మిమ్మల్ని కొట్టడానికి

***Expunged as ordered by the Chair

ప్రయత్నం చేస్తున్నారు. స్టాఫ్‌ను కొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. బల్లలు విరగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. కెమేరాలు విరగొట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా ఫోన్స్ విరగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి వాళ్లపైన చర్యలు తీసుకోవలసిన అవసరముంది. అందుచేత నేను మోషన్ మూవ్ చేస్తున్నాను. మనకున్న రూల్స్ ప్రకారంగా, మనకున్నటువంటి ఆ సంప్రదాయాల ప్రకారంగా ఏదైతే ప్రివిలేజెస్ కమిటి ఉందో, మనముందు గత మూడు రోజుల నుంచి సభలో జరిగిన సంఘటనలున్నాయి కాబట్టి, ఈ సంఘటనలన్నీ కూడా వీడియోలో చిత్రీకరిస్తున్నారు. పేపర్లలో వ్రాస్తున్నారు. ఈనాడు మీడియా చూసినా, వీడియోలు చూసినా లేకపోతే మనకున్న లైవ్‌టెలికాస్ట్ చూసినప్పటికి కూడా చాలా స్పష్టంగా వీళ్లు చేసేటటువంటి దౌర్జన్యం కనబడుతోంది. ఈ సంఘటనలను, వీళ్లు చేసిన ఈ దౌర్జన్యాలన్నింటినీ కూడా మనం ప్రివిలేజెస్ కమిటీకి మూవ్ చేయాల్సిన అవసరముంది. అందువల్ల నేను ఈ హౌస్ ముందు ఒక తీర్మానం ఉంచుతున్నాను. సదరు అంశాన్ని తమరు ప్రివిలేజెస్ కమిటీకి మూవ్ చేయాలి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

''The House resolves to refer the entire incidents, for the last three days to the Privilege Committee, to take appropriate action against the Members, who were responsible for unruly behavior in the House .

అధ్యక్షా, this House also resolves in condemning the attack on the Chair, on the Police Personnel posted in the House, and also Assembly Staff' discharging their duties in the House."

ఉ.10.40

(ప్రతిపక్షసభ్యులు శ్రీ కంబాల జోగులు, శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి, శ్రీ ఐజయ్య, శ్రీ ఎం. సునీల్ కుమర్, శ్రీ కొక్కిలిగడ్డ రక్షణనిధి, శ్రీ కిలివేటి సంజీవయ్య, శ్రీచెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీ చిర్ల జగ్గిరెడ్డి ప్లకార్డులు చేబూని శాసనసభ సచివాలయ కార్యదర్శి, ఉపకార్యదర్శి మరియు సిబ్బంది, రిపోర్టర్ల బల్లల పైకి పాదరక్షలతో ఎక్కి, కొంతమంది సభ్యులు గౌరవ సభాపతిపై పేపర్స్ విసురుతూ సి.ఎం. డౌన్ డౌన్ అని నినాదాలు చేయసాగారు)

అందుచేత, ఈ తీర్మానాన్ని ప్రివిలేజ్ కమిటీకి మూవ్ చేసి, అన్ని అంశాలను, వీడియో క్లిప్పింగ్స్‌ని కూడా ఎగ్జామిన్ చేసి, తదుపరి సభకు నివేదిక ఇచ్చి బాధ్యులపైన చర్యలు తీసుకునే విధంగా ప్రివిలేజ్ కమిటీకి రెకమెండ్ చేయమని కోరవల్సిందిగా ఈ సభ తీర్మానం చేస్తోంది.

**MR.SPEAKER:** Motion moved. The question is"

**''The House resolves to refer the entire incidents, for the last three days to the Privilege Committee, to take appropriate action against the Members, who were responsible for unruly behavior in the House .**

**This House also resolves in condemning the attack on the Chair, on the Police Personnel posted in the House, and also Assembly Staff' discharging their duties in the House."**

(PAUSE)

The Motion was carried and the Resolution was adopted.

(ఈ సందర్భంలో శ్రీమతి అనిత తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

Mrs. V. Anitha....................

(ప్రతిపక్షసభ్యులచే పోడియం వద్ద తీవ్ర అంతరాయం కొనసాగింపు)

**శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావుపేట):** ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు పరిస్థితులు చూస్తుంటే ఇంతవరకూ ఏ శాసనసభలో కూడా జరగని, చూడనటువంటి విషయాలన్నీ కూడా ప్రజలు తేటతెల్లంగా చూస్తున్నారు.

(ఈ సందర్భంలో పోడియం వద్ద మరియు బల్లలపైన ఉన్న ప్రతిపక్షసభ్యులు 'షేమ్, షేమ్' అని నినాదాలు చేయసాగారు)

మూడు రోజుల అసెంబ్లీ సమావేశాలలో మూడు నిమిషాలు కూడా ప్రజా సంక్షేమం గురించి గానీ, ప్రజాభివృద్ధి గురించి గానీ మాట్లాడటానికి వీలు కల్పించకుండా ప్రతిపక్ష నాయకుడి నాయకత్వంలో నడుస్తున్న ప్రతిపక్ష సభ్యులు ప్రవర్తించిన తీరు చూస్తుంటే నిజంగా సిగ్గుగా అనిపిస్తోంది.

('షేమ్, షేమ్' అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు శాసనసభ సచివాలయ కార్యదర్శి మరియు సిబ్బంది బల్లలు పైకి పాదరక్షలతో ఎక్కి మరియు మరికొంతమంది ప్రతిపక్షసభ్యులు పోడియం చుట్టుముట్టి గౌరవ సభాపతిపై పేపర్స్ విసురుతూ అరవసాగారు)

ఇది ఎంత దిగజారుడు రాజకీయమంటే మహిళా ఎంఎల్ఏలను కూడా అడ్డం పెట్టుకుని, మహిళా మార్షల్స్‌ను కూడా భయభ్రాంతులకు గురి చేసే విధంగా వీళ్లు ప్రవర్తిస్తున్న తీరు చూస్తుంటే నిజంగా ఈరోజు మహిళా లోకం ఎటు వైపు వెళ్లిపోతున్నదనే విషయం అర్థమవుతోంది. అంటే మహిళలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేసేటంత నీచ పరిస్థితుల్లో ఈరోజు రాజకీయాలు దిగజారాయా, అటువంటి పరిస్థితిని ఈరోజు ప్రతిపక్షనాయకుడు కల్పించాడా? ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు ఎటువంటి సందేశం మనం పంపిస్తున్నాం, రాబోయే తరంలో అసెంబ్లీకి రావాలనుకునే వారికి మీరిస్తున్న (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) సందేశం ఎటువంటిది?

(ఈ సందర్భంలో షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు పదే పదే అరవసాగారు)

ఈ అసెంబ్లీ 50 సంవత్సరాల చరిత్రలో ఏరోజు కూడా మార్షల్స్‌ను పెట్టుకుని సభ నడిపించుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితి రాలేదు. అసలు వీళ్లకు ఏ విషయంలోనూ క్లారిటీ లేదు. 3 రోజులు కాదు, 30 రోజులు అసెంబ్లీని నడిపించినా వీళ్ల పరిస్థితి ఇంతే.

(సీ.ఎం. డౌన్ డౌన్ అని బిగ్గరగా ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

ఎందుకంటే ప్రజలు వాళ్ల అభివృద్ధి గురించి, వారి సంక్షేమం గురించి పాటుపడతారని అసెంబ్లీకి పంపిస్తే ఈరోజువాళ్ల నాయకుడి తాలూకు నైజాన్ని, ప్రవృత్తిని వీళ్ల (వైకాపా సభ్యుల నుద్దేశించి) ప్రవృత్తిగా మార్చుకుని ఆ *** అసెంబ్లీలోకి తీసుకువస్తే, చూస్తూ ఊరుకోవడానికి అధికార పక్షం, ప్రజల పక్షం వైపు ఉంది. ఈరోజు అధికార పక్షం ఎట్టి పరిస్థితుల్లో దీనిని **tolerate** చేసే ప్రసక్తి లేదు. మాకు ప్రజలు ముఖ్యం. మేము ప్రజలకు జవాబుదారీతనంతో ఉన్నాం. ఈరోజు నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతీ ఒక్క విషయంలోనూ ఎంత జవాబుదారీతనంతో ఉన్నారంటే, ముఖ్యంగా కరవు విషయంలో అనంతపురం జిల్లాలో నాలుగు రోజులు పర్యటించారు.

(ప్రతిపక్షసభ్యులు షేమ్, షేమ్ అని బిగ్గరగా అరుస్తూ, పేపర్స్ గౌరవసభాపతిపై విసరసాగారు)

వీళ్లు (ప్రతిపక్ష సభ్యులు) ప్రత్యేక హోదా గురించి ఏదో మాట్లాడుతున్నారు. నిజంగా ప్రత్యేక హోదా గురించి వీళ్లకు చిత్తశుద్ధి ఉంటే స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత చర్చ జరపడానికి ఎందుకు ముందుకు రావడం లేదు? అంటే వీళ్ల దగ్గర పాయింట్స్ లేవా, వీళ్ల దగ్గర సబ్జెక్టు లేదా ప్రత్యేక హోదా గురించి వీళ్లకు సభలో మాట్లాడే దమ్ము లేదా? ప్రత్యేక హోదా ముసుగులో ఈరోజు మూడు రోజుల సభా కాలాన్ని వృథా చేస్తూ, సభా వేదికగా చేస్తున్న వీళ్ల ప్రవర్తనను ఖండిస్తున్నాం. ప్రివిలేజెస్ కమిటీకి ఏదైతే రెఫర్ చేశామో, ఆ సభ్యులందర్నీ సస్పెండ్ చేసి, ఏవైతే చర్యలు తీసుకుంటారో, ఆ విధమైన చర్యలు తీసుకుని సభను సజావుగా నడిపించాలని కోరుతున్నాను.

***Expunged as ordered by the Chair

(ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం కొనసాగింపు)

(ఈ సందర్భంలో విష్ణుకుమార్‌రాజుగారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

**మిస్టర్ స్పీకర్:** విష్ణుకుమార్ రాజు గారూ...

(ప్రతిపక్షసభ్యులు శ్రీ కంబాల జోగులు, శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి, శ్రీ ఐజయ్య, శ్రీ ఎం. సునీల్ కుమర్, శ్రీ కొక్కిలిగడ్డ రక్షణ నిధి, శ్రీ కిలివేటి సంజీవయ్య, శ్రీచెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీ చిర్ల జగ్గిరెడ్డి ప్లకార్డులు చేబూని శాసనసభ సచివాలయ కార్యదర్శి, ఉపకార్యదర్శి మరియు సిబ్బంది బల్లల పైకి పాదరక్షలతో ఎక్కి, కొంతమంది సభ్యులు గౌరవ సభాపతిపై పేపర్స్ విసురుతూ సి.ఎం. డౌన్ డౌన్ అని గట్టిగా నినాదాలు చేయసాగారు)

**శ్రీ పి.విష్ణుకుమార్ రాజు:** అధ్యక్షా, వాళ్లను (ప్రతిపక్ష సభ్యులను) సస్పెండ్ చేయాలని తమరికి మొన్న కూడా చెప్పాం. నిన్న ఇద్దరు సభ్యులు బెం|ల పైకి ఎక్కారు. అప్పుడు సస్పెండ్ చేయని కారణంగా ఈరోజు ఎనిమిది మంది సభ్యులు బెం|ల పైకి ఎక్కారు. ఇక్కడ మహిళా సభ్యురాళ్లున్నారు.

(ప్రతిపక్ష మహిళా సభ్యులు గౌరవ సభాపతిని సమీపించడానికి మహిళా మార్షల్స్‌ను తోసుకుంటూ వెళ్లడానికి ప్రయత్నించసాగారు)

మహిళా సభ్యురాళ్లు కూడా మహిళా మార్షల్స్‌ను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించడం చాలా బాధాకరం.

('షేమ్, షేమ్' అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు శాసనసభ సచివాలయ కార్యదర్శి మరియు సిబ్బంది బల్లలు పైకి పాదరక్షలతో ఎక్కి, పోడియం చుట్టుముట్టి గౌరవ సభాపతిపై పేపర్స్ విసురుతూ అరవసాగారు)

అట్లాగే ఇక్కడ మహిళా రిపోర్టర్లు, అధికారులు కూడా ఉన్నారు. వాళ్లు వాళ్ల సీట్లలో కూర్చోవడానికి ఇబ్బందిపడుతుంటే నేను చూసి బయటకు పంపించే ప్రయత్నం చేయడం జరిగింది. ఇది చాలా దారుణాతి దారుణం.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమ స్థానంలో చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు)

అందరూ బాధపడుతున్నా, గౌరవ ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి గారు మాత్రం చిరునవ్వుతో చూస్తున్నారు. ఇంత కంటే ఘోరం మరొకటి లేదు. ఇటువంటి తీరును ప్రపంచం మొత్తం చూస్తోంది. ఇటువంటి తీరు చాలా దారుణాతి దారుణం. మీరు తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోకపోతే మన ఆంధ్ర రాష్ట్ర ప్రజలెవరూ మనల్ని కూడా క్షమించరు. కాబట్టి దయచేసి తమరు తీవ్రమైన చర్యలు తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

(తెలుగు జాతిని తాకట్టు పెట్టిన సి.ఎం. డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

**శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్:** అధ్యక్షా, ఇది అసెంబ్లీ చరిత్రలోనే చాలా బాధాకరమైన రోజు. ఎందుకంటే ఒకవైపు ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు ప్రకటన ఇస్తాం, ఈ రాష్ట్రానికి అత్యంత ముఖ్యమైన ఈ రాష్ట్ర ప్రయోజనాలు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి అరుణ్‌జైట్లీ గారు ఏదైతే ప్రకటన చేశారో, దానిమీద రాష్ట్ర ప్రభుత్వం ఒక విస్పష్టమైన ప్రకటనను సభా నాయకుడిగా సభలో చేసిన తరువాత, చర్చిద్దాం ముందుకు రమ్మంటే ప్రతిపక్షం ఎందుకు ముందుకు రావడం లేదో నాకు అర్థం కావడం లేదు. చర్చించడానికి ముందుకు రాకుండా సభలో తమ యొక్క సభ్యుల ద్వారా ఈ విధంగా అరాచకాన్ని ప్రోత్సాహించడమనేది చాలా బాధాకరమని తమరికి తెలియచేస్తున్నాను.

(ప్రతిపక్షసభ్యులు సి.ఎం. డౌన్ డౌన్ అంటూ శాసనసభ సచివాలయ కార్యదర్శి మరియు సిబ్బంది టేబుల్స్ పైన ఉన్న పుస్తకాలను చింపి గౌరవ సభాపతిపై విసరగా, మిగతా సభ్యులు పోడియం వద్ద నిల్చుని పోడియాన్ని గట్టిగా కొడుతూ నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, ప్రతిపక్షం యొక్క పాత్ర ఏమిటి? ప్రజలు మీకు ప్రతిపక్షంగా బాధ్యత అప్పజెప్పారంటే, ఈ సభలో ప్రజా సమస్యల మీద, రాష్ట్రానికి సంబంధించిన అత్యంత ప్రధానమైన సమస్యల మీద చర్చించమని మీకు బాధ్యత అప్పచెబితే, మిమ్మల్ని కన్‌స్ట్రక్టివ్ అపోజిషన్‌గా ఉండమంటే, మీరు ఆ బాధ్యతను నిర్వర్తించకుండా ప్రతిపక్షంగా వైకాపా పార్టీ destructive opposition పాత్ర పోషించడం చాలా బాధాకరమని నేను తెలియచేస్తున్నాను.

(సి.ఎం.రాజీనామా చెయ్యాలి అని పేపర్స్ విసురుతూ గట్టిగా అరవసాగారు)

ఎందుకంటే నాకు గుర్తు, గత శాసనసభలో కూడా మేమున్నాం. ఆరోజు ఈ రాష్ట్రంలో సమైక్యాంధ్ర ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉన్నా కూడా, అన్ని వైషమ్యాల మధ్య కూడా శాసనసభ్యులు ఈవిధంగా ప్రవర్తించలేదు. కానీ ఈరోజు ఈ శాసనసభలో ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత వైకాపా శాసనసభ్యులు, శాసనసభలో మైకులు లాగేయడం, బెంచీలెక్కడం, అరాచకాన్ని సృష్టించడం, స్పీకర్ గారి మీద దౌర్జన్యం చేయడం, ఇది ఏ విధంగా ప్రజా సమస్యలకు పరిష్కారం చూపెడుతుందని మేము ప్రశ్నిస్తున్నాం.

(ప్రతిపక్షసభ్యులు శాసనసభ సచివాలయ సిబ్బంది బల్లలపై పాదరక్షలతో నిలబడి సి.ఎం.డౌన్ డౌన్ అని బిగ్గరగా అరుస్తూ, పేపర్స్ సభాపతిపై విసరసాగారు)

అధ్యక్షా, వాళ్లను (వైకాపా సభ్యుల నుద్దేశించి) ఒకటే అడుగుతున్నాను. మాజీ శాసనసభ్యులు ఎవరైతే చనిపోయారో, వాళ్లకు ఈ సభ సంతాపం ప్రకటిస్తుంటే, వైకాపా సభ్యులకు చిత్తశుద్ధి లేదు. వాళ్ల శాసనసభ్యులకు సంబంధించి.... (మైకు కట్ చేయబడింది)

**MR.SPEAKER:** Minister for Finance......

(ప్రతిపక్షసభ్యులు శాసనసభ సచివాలయ సిబ్బంది బల్లలపై పాదరక్షలతో నిలబడి సి.ఎం.డౌన్ డౌన్ అని బిగ్గరగా అరుస్తూ, పేపర్స్ సభాపతిపై విసరసాగారు)

**SRI YANAMALA RAMAKRISHNUDU:** Speaker, Sir, just I want to add one thing. ప్రజాస్వామ్యంలో శాసనసభ అంటే ఒక పవిత్రమైన దేవాలయం. ప్రజల యొక్క సమస్యలను చర్చించే దేవాలయం. కానీ ఈ పవిత్రమైన దేవాలయంలో చెప్పులతో సహా బెంచీలెక్కి నిలబడటమనేది చాలా అసభ్యకరమైన విషయం.

(అంతరాయం కొనసాగింపు)

ఇదంతా మీరు పరిగణనలోకి తీసుకోవాలి. ఎవరైతే చెప్పులతో బెంచీలు ఎక్కారో, ఎవరైతే మీమీద పేపర్ బాల్స్ విసిరారో వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవలసిన అవసరముంది. అవసరమైతే పర్మినెంట్‌గా వీళ్లను సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉంటుంది.

**MR.SPEAKER:** Now, the House is adjourned….

(ఈ దశలో శాసనసభ సచివాలయ సిబ్బంది బెంచీలపై ఎక్కి నినాదాలు చేస్తున్న సభ్యుల వెనుక వైపు నుంచి ఒక ఫైల్ శాసనసభాపతిపై విసిరివేయబడింది)

Sine die.

**(Then the House adjourned *sine die* at 10.48 a.m.)**

******

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati”.**